క్లుప్తంగా

కిట్స్‌లో జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలు

ప్రత్తిపాడు: వట్టిచెరుకూరు మండల పరిధిలోని వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలు జరిగాయి. విశ్వవిద్యాలయం పరిధిలోని పలు ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు క్రీడాకారుల్ని పరిచయం చేసుకుని పోటీల్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ శేఖర్ పాల్గొన్నారు.

విజ్ఞాన్ విద్యార్థి పృథ్వీరాజ్‌కు పీహెచ్‌డీ



చేబ్రోలు: తమ విద్యార్థి గరిగిపాటి పృథ్వీరాజ్‌కు శుక్రవారం పీహెచ్‌డీ పట్టా అందజేసినట్లు విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ పి.నాగభూషణ్ తెలిపారు. '' ప్రిపరేషన్, క్యారక్టరైజేషన్ అండ్ కంపుటేషనల్ మెషినింగ్ స్టడీస్ ఆన్ అల్యూమినియం సిలికాన్ 7- సిలికాన్ కార్బైడ్ కాంపోసైట్'' అనే అంశంపై పరిశోధన చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్‌ను ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

ప్రాంగణ ఎంపికల్లో చిప్స్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు రూరల్: ప్రతి విద్యార్థికీ ఉజ్వల భవిష్యత్తును కల్పించడం లక్ష్యమని చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విద్యాధర్ తెలిపారు. చౌడవరం గ్రామంలోని కళాశాలలో శుక్రవారం చెన్నైకి చెందిన ఎపిసోర్స్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాలకు చెందిన 55 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యాధర్ మాట్లాడుతూ సంస్థ ఏడాదికి రూ 2.5 లక్షల వేతనంతో విద్యార్థులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఉద్యోగాలకు పొందిన విద్యార్థుల్ని కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్. శ్రీనివాస్, సెక్రటరీ డాక్టర్ సీఎస్. శ్రీనివాస్, ట్రెజరర్ ఆర్. గోపాలకృష్ణ అభినందించారు.

జగనన్న పేదల పక్షం.. పెత్తందారుల వైపే ప్రతిపక్షం



రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి, నేతలు



బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్

- ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి
- మంచి జరిగిందని భావిస్తేనే ఓటేయండన్న ఏకైక సీఎం జగన్
- రూ. 2.45 కోట్లతో అంకిరెడ్డిపాలెం ప్రధాన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన
- జగన్న పాలనలో అందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు: సమన్వయకర్త బలసాని

గుంటూరు రూరల్: రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన బరిలో దిగుతున్నట్లు ప్రభుత్వ విప్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి వెల్లడించారు. మరోవైపు మిగిలిన అన్ని పార్టీలు మూకుమ్మడిగా పెత్తందారుల పక్షాన ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఎందరు ఏకమైనా సరే తమ పాలనలో మంచి జరిగిందని భావిస్తేనే ఓటేయండని అత్యంత సాహసోపేతంగా ప్రజలకు పిలుపిచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. నల్లపాడు నుంచి అంకిరెడ్డిపాలెం, లింగాయపాలెం మీదుగా పుల్లడిగుంట వరకు రూ 2.45 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతా రామాంజనేయులు, రూరల్ మండల ఎంపీపీ ఇంటూరి పద్మావతి, నల్లపాడు కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ థామస్ నాయుడుతో కలిసి ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ కార్యక్రమం తీసుకున్నా కూడా తద్వారా సమాజంలో స్పష్టమైన మార్పు తేవాలన్న సంకల్పంతోనే సీఎం జగన్ ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. స్వాతంత్ర్యం అనంతరం ఎన్నో పార్టీలు, ఎందరో ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు కానీ... దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్. జగనమోహన్‌రెడ్డి మాదిరి సుపరిపాలన అందించిన దాఖలాలు లేవని ఆయన స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు వైఎస్సార్ ఒకడుగు ముందుకు వేస్తే... దానికి కొనసాగింపుగా వైఎస్.జగమోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన సంస్కరణలతో నాలుగడుగులతో నవ సమాజ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. దీనికి ప్రత్యక్ష నిదర్శనంగా గుంటూరులో ఇప్పటికే వందల కోట్ల రూపాయల వ్యయంతో అనేక ప్రగతి పనులు పూర్తయినట్లు వెల్లడించారు. గతంలో ప్రజలకు ప్రత్యక్ష నరకాన్ని చవిచూపించిన గుంటూరు రోడ్లన్నీ ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నట్లు ఆయన చెప్పారు. 2019లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతే ఇది సాధ్యమైందన్న వాస్తవాన్ని ప్రజలంతా గుర్తించాలని కోరారు. ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ ప్రయోజనాలు ఎటువంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేసిన ఘనత సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. అనంతరం స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అల్పాహార పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో సేవాదళ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటప్పారెడ్డి, చల్లావారిపాలెం సర్పంచ్ ఆరుదల సాంబశివరావు, అంకిరెడ్డిపాలెం కార్పొరేటర్ శ్యామల వెంకటరమణాదేవి, పెదపలకలూరు కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, నల్లపాడు పార్టీ ప్రెసిడెంట్ యోగేశ్వరరెడ్డి, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ దుగ్గెంపూడి కిశోర్‌రెడ్డి, బొల్లెద్దుల వెంకటేశ్వర్లు, కందుకూరి జ్యోతి, దుగ్గెంపూడి భూపాల్‌రెడ్డి, అంకిరెడ్డిపాలెం డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు లేళ్ల పెద్ద అప్పిరెడ్డి, కార్యదర్శి కుర్రా సాంబిరెడ్డి, వజ్రాల శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నూనె ఉమామహేశ్వరరెడ్డి, ఆర్ అండ్ బీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరి, నడవా వీరయ్య, వీరాంజనేయులు, ఉగ్గం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు చేబ్రోలులో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

చేబ్రోలు: మండల కేంద్రమైన చేబ్రోలులో రూ. 5కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్ని శనివారం పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య ప్రారంభించనున్నట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. చేబ్రోలులో రూ.1.31 కోట్లతో నిర్మించిన 3,4,5 గ్రామ సచివాలయాలతో పాటు రూ.2.90కోట్లతో నిర్మించిన లేమల్లెపాడు రోడ్డు, ఐదో గ్రామ సచివాలయం పరిధిలో రూ.53లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత రహదారుల్ని ప్రారంభించనున్నట్లు వివరించారు. చేబ్రోలులో మొత్తం ఐదు సచివాలయాలకు గానూ ఇప్పటికే రెంటింటిని ప్రారంభించామని చెప్పారు. మిగిలిన మూడింటిని ప్రారంభోత్సవాలకు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

జగనన్న పాల వెల్లువతో పాడి రైతుల అభ్యున్నతి

తెనాలి సబ్ కలెక్టర్ ప్రకర్ జైన్

కాకుమాను: పశు పోషకులను అన్ని విధాలుగా ఆదుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పాల వెల్లువ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెనాలి సబ్ కలెక్టర్ ప్రకర్ జైన్ తెలిపారు. కాకుమానులో జగనన్న పాల వెల్లువ కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రాలలో పశుపోషకులకు ప్రభుత్వం అందించే సేవల గురించి వివరించి పాల సేకరణ పెరిగే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో తప్పనిసరిగా కేంద్రాల్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ నల్లమోతు శివరామ కృష్ణ, తహసీల్దార్ పి.పార్వతి, ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఎం సోమశేఖర్‌పాల్గొన్నారు.

అర్హులను గుర్తించాలి

స్థానిక ఎస్టీ కాలనీలో నివేశన స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులను గుర్తించాలని సబ్ కలెక్టర్ ప్రకర్ జైన్ అధికారుల్ని ఆదేశించారు. గతంలో కాలనీకు చెందిన 63 మందిని అర్హులుగా గుర్తించి పంచాయతీ తీర్మానం చేసిందని తెలిపారు. మరలా మరో ఐదు కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయని, వారి వివరాల్ని సేకరించాలని ఆయన సూచించారు.

జగనన్న పాలవెల్లువతో రైతులకు ఆదాయం

ప్రభుత్వం తీసుకువచ్చిన పాలవెల్లువ పథకంతో పాడి రైతుల అభివృద్ధి సాధ్యపడుతుందని పాతమల్లాయపాలెం సర్పంచ్ కాసు పద్మావతి అన్నారు. ప్రత్తిపాడు, నడింపాలెం, తుమ్మలపాలెం, కోయవారిపాలెం, పాతమల్లాయపాలెం, గనికపూడి, వంగిపురం, యనమదల గ్రామాల్లో శుక్రవారం జగనన్న పాలవెల్లువ కేంద్రాల ప్రారంభోత్సవాలు అట్టహాసంగా జరిగాయి. పాతమల్లాయపాలెంలో సర్పంచ్ కాసు పద్మావతి, నడింపాలెంలో సర్పంచ్ లాం రత్నకుమార్, తుమ్మలపాలెంలో సర్పంచ్ చల్లా నాగమల్లేశ్వరి కేంద్రాల్ని ప్రారంభించారు. అనంతరం రైతుల నుంచి పాలు సేకరించి వారికి స్లిప్పులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పాలవెల్లువ కేంద్రాల్లో ప్రైవేట్ డైరీ కన్నా మంచి ధర లభిస్తుందని తెలిపారు. లాం రత్నకుమార్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేలా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల్లో పాల కేంద్రాల్ని ఏర్పాటు చేశారని తెలిపారు.



పాల ఉత్పత్తిదారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ ప్రకర్ జైన్



పాతమల్లాయపాలెంలో రైతులకు స్లిప్పులు అందజేస్తున్న సర్పంచ్ పద్మావతి

'జగనన్న సురక్ష'తో పేదల ఆరోగ్యానికి రక్ష

గుంటూరు రూరల్: రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యానికి రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమని ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని చల్లావారిపాలెంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా జగనన్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని, రానున్న ఎన్నికల్లో మరోసారి ఆయన్ను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. పప్రత్తిపాడు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించుకునేందుకు సైనికుల్లా కృషి చేద్దామని తెలిపారు. అనంతరం పలువురికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆదినారాయణ, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, సర్పంచ్ ఆరుదల సాంబశివరావు, వైద్య ఆరోగ్యశాఖ, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, ఆశాలు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి సీఎం జగన్ భరోసా

పొన్నూరు: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని వైఎస్సార్ సీపీ పట్టణ మహిళ అధ్యక్షురాలు మూకిరి అనిలా కుమారి తెలిపారు. పట్టణంలోని క్యాబిన్ పేట సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అనిలా కుమారి మాట్లాడుతూ శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. శిబిరంలో పలువురు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొద్దులూరి రంగారావు, నాయకులు గేరాకుమారి, షేక్ షర్మిల, మున్సిపల్ అధికారి కామేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ నాగార్జున యూనివర్శిటీ ద్వారా B.A, B.Com, BBA,B.Lisc,M.A,M.Com,MSW,MA(Journalism),MA(HRM),M.Lisc. APలో Direct10th, Inter(All Groups). 7386406839, 7386706839

■ గుంటూరు కుప్పర్ ఫిజియోథెరపి కాలేజి నందు BPT, MPT కోర్సులకు అతి తక్కువ ఫీజులలో సీట్లు కలవు. క్లినికల్ ట్రీట్‌మెంట్ కలదు. సంప్ర॥ 6300004967, 8573929218

REAL ESTATE

PLOT FOR SALE

■ వినుకొండ టౌన్ దగ్గరలో తారురోడ్డు ప్రక్కనే ఎర్రచందనం మొక్కలతో 30 అడుగుల రోడ్లు ఇచ్చిన ప్లాట్స్ సెంట్ కేవలం 75000 మాత్రమే. 9059440723

■ రాజధాని అమరావతిలో నిడుముక్కల నందు శ్రీవారి బృందావనంలో CRDA ప్లాట్స్ కలవు. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. సంప్ర॥ 9090185393

■ గుంటూరు ARR-PH5 200Sft రోడ్ ఆనుకొని ఉన్న మా వెంచర్ నందు తూర్పు పడమర ఫేసింగ్ గల ఓపెన్ ప్లాట్లు అందుబాటుధరలో కలవు. గజం 6999/- 9700301248, 9393097399

■ అమరావతి ముఖ ద్వారమైన సత్తెనపల్లిలో రైల్వే గేట్ దగ్గర హైవే రోడ్ ఫేసింగ్ వెంచర్‌లో 2 & 3 సెంట్ల ప్లాట్ తక్కువ ధరలో 7416941975, 9848110359

TO-LET

■ అంకమ్మనగర్ మెయిన్‌రోడ్డు Opp: SP బంగ్లా వెంకటలక్ష్మి నిలయం గ్రౌండ్‌ఫ్లోర్ 4 గదులు పోర్షన్ ఫ్యామిలీకు, ఆఫీసుకు అద్దెకు గలదు. ఫోన్: 99591 25860

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

WANTED

■ Need machine operator(training will be provided) Any degree Age:18-30, Timings: 8.30-7.30 Sal Upto 11k. Cont: Pattabhi puram,. Cell : 8712126699

■ ప్రముఖ సెక్యూరిటి సంస్థ నందు గుంటూరు ఆటోనగర్, ఇన్నర్‌రింగ్‌లో నైట్‌డ్యూటి సెక్యూరిటి గార్డులుకావలెను.Age:50లోపు, 12Hrs Duty, మంచి జీతం. 9652888259, 9885991250

■ గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు మేనేజర్ కావలెను. పంప్ బాయ్స్ & గర్ల్స్ P/T, F/Tకలదు ✆ 7799689889, 8074546302

■ గుంటూరు సిటిలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డులు కావలెను. వయస్సు 45సం॥లోపు, ఆకర్షణీయమైన జీతం. సెల్ : 8179937267

■ హాస్టల్ ఇన్‌చార్జ్‌లు, క్లాస్ ఇన్‌చార్జ్‌లుగా వర్క్ చేయుటకు పురుషులు కావలెను. జీతం: 10,000/- నుండి 12,000/- వరకు ఇవ్వబడును మరియు ఉచిత భోజనం, వసతి కల్పించబడును. విద్యార్హతలు: ఇంటర్, డిగ్రీ, వయస్సు 23+, ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించగలరు. మాస్టర్ మైండ్స్. ఫోన్ : 8978480383

■ గుంటూరులోని హోటల్ గ్రాండ్ నాగార్జున నందు లేడీస్ రిసెప్షనిష్ట్ అర్హత: డిగ్రీ, వెయిటర్స్, రూమ్ బాయ్స్, కిచెన్‌మాస్టర్స్ కావలెను. బ్రాడీపేట, మెయిన్‌రోడ్డు, గుంటూరు. 8143695977

■ 10th- ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్నవారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఒన్లీ ఆఫీస్‌వర్క్ 9963255441

■ గుంటూరు లోకల్ వారికి మాత్రమే మా సంస్థ నందు వర్క్ చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. అ:10th-డిగ్రీ, జీతం:8000-10,000 + ఇన్సెంటివ్స్. సంప్ర॥ 9666053117, 8500486125

■ ప్రముఖ సంస్థ నందు గుంటూరులో పని చేయుటకు స్త్రీ/పురుషులు & లేడి టెలికాలర్స్ కావలెను. అర్హత: 7th-డిగ్రీ(P/F), వ: 18-35సం॥ జీతం: 12-30వేలు. 9494579248, 8801227266

■ Wanted Experienced Faculties/ Trainers to teach MS Office, Tally, SAP, C Language, Java, Python, Autocad, 3DS Max, Revit, Spoken English. 9985943539

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 9177736826

■ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు ఎంప్లాయిస్ స్త్రీ పురుషులు కావలెను. జీతం: 13500 - 25000 అర్హత : 10th-డిగ్రీ. 7095933563, 9550663111

■ గుంటూరు, తెనాలి, బాపట్ల, రేపల్లె, చీరాల, నర్సరావుపేట, చిలకలూరిపేట ప్రైవేటు సంస్థల లో పనిచేయుటకు యువతి, యువకులు కావలెను. Q:7th-PG,Sal:18-35వేలు. 9080740757

■ MP సుదర్శనం & సన్స్ H.P పెట్రోలు బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ /గర్ల్స్ కావలెను. Opp: హిందూ కాలేజి సిగ్నల్ సర్కిల్, గుంటూరు. 8885008882

■ Wanted Teachers to Teach All Subjects Nurserys to 10th Classes. Cont: email : prasanna@moriah.school ✆ 8019535068

■ నిరుద్యోగ యువతి, యువకులకు MS Office, Tally & Communication Skills లలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించబడును. 8520055679

■ Wanted Male Receptionist Male LabTechnician, ICU Staff, Male Pharmacist, Driver, Ayammalu in Tenali. 08644-355799, 9666354489

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 9885682589

■ గుంటూరు, లాలాపేట, ఫ్రూట్ మార్కెట్ వద్ద గల జ్యూయలరీ షోరూమ్ నందు పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. వ:18-25సం॥ ✆ 7095946402, 7702472061

■ JH ఫ్యాషన్స్ రెడీమేడ్ షోరూంలో పనిచేయుటకు అసిస్టెంట్ మేనేజర్, సేల్స్ పర్సన్ (స్త్రీలు) కావలెను. అర్హతను బట్టి జీతం ఇవ్వబడును. Cont: JH ఫ్యాషన్స్ షోరూం, 1st లైన్, సాయి నాథ్ కాలనీ, మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు. 9493419944

■ గుంటూరు జిల్లా చేబ్రోలులో గల ప్రైవేట పాఠశాలలో 6th-10th మ్యాథ్స్ (ఇంగ్లీష్ మీడియం) సబ్జెక్టు బోధించుటకు ఉపాధ్యాయులు కావలెను. 9642254889

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ ఫామ్ ల్యాండ్ కంపెనీలో వర్క్ చేయుటకు డోర్ టు డోర్ మార్కెటింగ్ టీమ్స్, మార్కెటింగ్ టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 8328060660

■ EAMCET మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, ఇంగ్లీష్, హిస్టరీ ఫ్యాకల్టీ కావలెను. [illegible] 2/2, బ్రాడీపేట, గుంటూరు. 9676123463

■ తొర్రూరు ఫామ్స్, ఉప్పలపాడు, [illegible] గుంటూరులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. [illegible] డ్యూటీ. ☎ 6302252056, 7286909727

■ బాలాజీ గ్రూప్స్ (AP, ము॥ ఢిల్లీ No.1) [illegible] ఇంటి / వంట పని, బేబీ కేర్ [illegible] కావలెను. [illegible] 6301068500, 8281452845

■ ప్రముఖ [illegible] కావలెను. [illegible] 95027 12418, 90306 12463

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్‌లో [illegible] 16,000- 25000/- [illegible] 9390493765

■ ప్రైవేట్ హోమ్‌కేర్ హైదరాబాద్ నందు [illegible] / నర్సులు కావలెను. [illegible] భోజనం. జీ : 18K Ph: 9160900024, 9640400073

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ నెంబర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సీఎం జగన్ పాలనలో ప్రతి గ్రామం సుభిక్షం

–ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్



రావిపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్

పెదనందిపాడు: జగనన్న పాలనలో గ్రామాలన్నీ సుభిక్షంగా ఉన్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని రావిపాడులో శుక్రవారం రాత్రి గుండె గుండెకు జగనన్న-గడప గడపకు కిరణన్న కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కిరణ్‌కుమార్‌కు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గడప గడపకు వెళ్లి ప్రతి ఒక్కరినీ పలకరించారు. ముందుగా వారి సమస్యల్ని అడిగి తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సీఎం వైఎస్. జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వంలో ప్రతి పథకం ఇంటికే వస్తోందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గానికి సేవ చేసే అదృష్టం రావడం తన అదృష్టమన్నారు. ఏ సమయంలోనైనా, ఏ సమస్య వచ్చినా తన వద్దకు రావచ్చని, మీ కిరణన్న మీ కుటుంబంలో భాగమవుతాడని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మొవ్వా శ్రీదేవి, మండల కన్వీనర్ షేక్ ఖాశీంపీరా, మొవ్వా శ్రీనివాసరావు, యడ్లపల్లి సుబ్బారావు, కఠారి అమృతయ్య, కారుమూరి ఇంద్రబాబు, ఆరుమళ్ల ప్రేమ్‌కుమార్, శిఖా వంశీ, పల్లపాటి వెంకటేశ్వర్లు, కారుమూరి గోపీచంద్, బిందెల వెంకటేశ్వర్లు, వెంచర్ల వెంకటేశ్వర్లు, అల్లడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాలిక విద్యతోనే దేశ భవిష్యత్

గుంటూరు రూరల్: బాలికల విద్యతోనే దేశ భవిష్యత్ బాగుంటుందని చలపతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాదెండ్ల రామారావు తెలిపారు. నగర శివారుల్లోని లాం నందున్న కళాశాలలో వారం రోజులపాటు నిర్వహించనున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ కార్యక్రమాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జున విశ్వవిద్యాలయం సహకారంతో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రతి రోజు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్లకార్డులు ద్వారా బాలిక విద్య ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ జి. నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలతో కెరీర్ సుస్థిరం



ప్రొఫెసర్ వైద్యనాథన్

ప్రత్తిపాడు: పోటీ ప్రపంచంలో విద్యార్థులు వినూత్న ఆలోచనలతో కెరీర్‌ను సుస్థిరం చేసుకోవాలని తమిళనాడు వెల్‌టెక్ యూనివర్సిటీ ఆర్ అండ్ డీ సెంటర్ ప్రొఫెసర్ డాక్టర్ సుందర పాండియన్ వైద్యనాథన్ తెలిపారు. వట్టిచెరుకూరు మండల పరిధిలోని వింజనంపాడు కేకేఆర్ అండ్ కేఎస్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఇన్నోవేషన్, ప్రాబ్లం సాల్వింగ్, రీసెర్చ్ మెథడాలజీ, సైంటిఫిక్ రైటింగ్, కనెక్టింగ్ థెయిర్ ఇన్నోవేషన్ ఐడియాస్ టు రీసెర్చ్ పేపర్స్‌పై నిర్వహిస్తున్న వర్క్‌షాప్ శుక్రవారంతో ముగిసింది. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ డాక్టర్ సుందర పాండియన్ వైద్యనాథన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాల్ని ప్రపంచానికి తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

నారాకోడూరు హైస్కూల్‌కు ఎస్‌బీఐ ఆర్థిక సాయం



చెక్కును అందజేస్తున్న ఎస్‌బీఐ అధికారులు

చేబ్రోలు: మండలంలోని నారాకోడూరు జెడ్పీ హైస్కూలుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిటల్ ఎడ్యుకేషన్‌కు అవసరమైన పరికరాల కోసం రూ.5 లక్షల సహాయాన్ని అందజేసినట్లు హెచ్‌ఎం ఎం. ఏడుకొండలు శుక్రవారం తెలిపారు. హైస్కూల్‌లో 800మంది విద్యార్థులు ఉన్నారు. కంప్యూటర్ ఎడ్యుకేషన్ కోసం సీఎస్ఆర్ ప్రోగ్రాం కింద రాష్ట్రంలోని 12 ప్రభుత్వ పాఠశాలలను ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ డిజిటల్ ఎడ్యుకేషన్ కోసం ఎంపిక చేసింది. దీనిలో నారాకోడూరు జెడ్పీ హైస్కూల్ ఉండటంతో రూ. 5లక్షలతో కంప్యూటర్స్ లేబరేటరీ ఏర్పాటు చేయనున్నారు. ఎస్‌బీఐ అధికారులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ముగిసిన గాయత్రీ మాత బ్రహ్మోత్సవాలు

గుంటూరు రూరల్: చౌడవరం గ్రామం దాసరిపాలెంలోని శ్రీ గాయత్రీ మాత ఆలయంలో 72వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు విశేష కార్యక్రమాలను నిర్వహించారు. చివరి రోజు పూజల్లో ప్రత్తిపాడు సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. స్వామివార్లను రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, రావెల కిశోర్‌బాబు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మూరి ప్రదీప్ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పర్యవేక్షించారు.

ఆర్‌వీఆర్‌జేసీలో ముగిసిన కొలరిడో-2024



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

గుంటూరు రూరల్: విజ్ఞానం, వినోదాత్మకత, క్రీడల్లో నైపుణ్యం, ప్రతిభను చాటుకునేందుకు దేశ నలుమూలల నుంచి 5,400 మంది విద్యార్థులు తమ కళాశాలకు రావడం గర్వకారణంగా ఉందని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్. శ్రీనివాస్ తెలిపారు. చౌడవరంలోని కళాశాల 39వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని గత రెండు రోజులుగా కొలరిడో-2024 పేరుతో నిర్వహిస్తున్న టెక్నికల్, సాంస్కృతికం, క్రీడల విభాగాల జాతీయ స్థాయి పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. విజేతలకు అతిథుల చేతుల మీదుగా రూ. 5 లక్షల ప్రోత్సాహక నగదు బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. శనివారం నిర్వహించనున్న వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎడ్వైజర్ ప్రొఫెసర్ వజ్జా సాంబశివరావు, ప్రముఖ సినీ హీరో తొట్టెంపూడి గోపీచంద్ పాల్గొంటున్నారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఆర్. గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె. కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ తెలిపారు.

సిద్ధార్థ్ రాయ్ చిత్ర బృందం సందడి

కొలరిడో-2024 నేషనల్ ఫెస్ట్ బహుమతుల ప్రదానోత్సవంలో విడుదలకు సిద్ధంగా ఉన్న సిద్ధార్థ్ రాయ్ చిత్ర బృందం కళాశాలను సందర్శించింది. కొంత సేపు విద్యార్థులతో తమ చిత్ర అనుభవాలను పంచుకుంది.

చదువుతో పాటు సేవాభావం అవసరం



ప్రచారంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ రామారావు తదితరులు

గుండవరం(చేబ్రోలు): విద్యార్థులు చదువుతో పాటు సేవాభావాన్ని అలవర్చుకోవాలని చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీదేవి తెలిపారు. గుండవరంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఆమెతో పాటు సర్పంచ్ చుక్కా సాయి నాంగేంద్రమ్మ ప్రారంభించారు. పర్యావరణం, ఆరోగ్యం, సామాజిక బాధ్యత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై ప్లకార్డులతో విద్యార్థులు, అధ్యాపకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో పి. శ్రీనివాసులు, కోఆర్డినేటర్ వి. రామకృష్ణ, హనుమంతరావు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

గుంటూరు రూరల్: ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రజా ఆరోగ్య పరిరక్షణకు జగనన్న ఎంతో కృషి చేస్తున్నారని ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ఏటుకూరులోని నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ప్రత్తిపాడు మండలంలో ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. మిక్కిలి అయ్యమ్మకు రూ. 5 లక్షలు, గనికపూడి కృష్ణబాబు కుటుంబానికి రూ. 5 లక్షలు, పెరికల సుభాషిణి కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమూల్ డైరీ ప్రారంభం

పెదనందిపాడు: మండలంలోని గొరిజవోలుగుంటపాలెంలో అమూల్ డైరీ కేంద్రాన్ని నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వజ్రాల కోటిరెడ్డి, పశుసంవర్ధక శాఖ జేడీఏ జె.పి. వెంకటేశ్వర్లు, డీడీ ఏ.వి.వి. సత్యనారాయణ, ఏడీఏ జగత్ శ్రీనివాస్, వైద్యాధికారి ఎం. అనిత, జెడ్పీ డెప్యూటీ సీఈవో జె. మోహన్‌రావు, డీఆర్‌డీఏ పీడీ వై. హరిహరనాథ్, తహసీల్దార్ లాజరస్, ఏపీఎం డి. సుబ్బారావు, మండల కన్వీనర్ షేక్ ఖాశింపీరా, కొండా కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ప్రత్తిపాడు డివిజన్
90109 57733 (ప్రత్తిపాడు)
90109 62225 (పొన్నూరు)
Office mail : sakshigntadvt@gmail.com